


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 09 నవంబరు 2025

పేజీలు 8


**కర్నూలు జడ్పి, మేజర్‌న్యూస్ :** కర్నూలు ఆర్టీసి-1 డిపోలో శనివారం మంత్రి టీజీ భరత్ మూడు ఇందిరా ఏసి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, మెరుగైన సౌకర్యాలు అందించడంలో భాగంగా కర్నూలు నుండి విశాఖపట్నంకు ప్రస్తుతం సూపర్‌లగ్జరీ సర్వీసులు మాత్రమే ఉన్నాయని అన్నారు. దూర ప్రాంతాల ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని ఏసి ఇంద్ర బస్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంద్ర బస్సులు రావడంతో కర్నూలు ప్రజా రవాణా అధికారి (ఆర్ఎం) శ్రీనివాసులు కృషి ఉందన్నారు. ఈ మద్య కాలంలో ప్రైవేటు బస్సుల్లో ప్రమాదాలు జరగడం బాధాకరమని మిగతా 2లో

- మూడు ఇందిరా బస్సులు ప్రారంభించిన మంత్రి టీజీ.భరత్

## ప్రజలకు మెరుగైన సేవలందించడమే ధ్యేయం


జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న మంత్రి టీజీ భరత్

## గొప్ప తత్వ వేత్త శ్రీ భక్త కనకదాసు

- జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్




మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్

**కర్నూలు , మేజర్ న్యూస్ :** మనుషులలో వివిధ కులాలు ఉన్నప్పటికీ మనుషులంతా ఒకటే అని చాటిన వ్యక్తి శ్రీ భక్త కనకదాసు అని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం శ్రీ భక్త కనకదాసు జయంతోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భక్తకనకదాసు మంచి గాయకుడు అని, 16వ శతాబ్దంలోనే భక్త కనకదాసు సమతా వాదిగా గుర్తింపబడ్డారని వారు పాడిన , రచించిన గేయాలను అందరూ స్వాగతించారన్నారు. తన కీర్తనల ద్వారా భక్తి తత్వాన్ని, సామాజిక సమానత్వాన్ని బోధించిన గొప్ప తత్వ వేత్త శ్రీ భక్త కనకదాసు అన్నారు. మిగతా 2లో

## భక్తిశ్రద్ధలతో కార్తీక వనసమారాధన

- కార్తీక వనసమారాధనోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా


పూజలు నిర్వహిస్తున్న కలెక్టర్ రాజకుమారి గణియా

**డోన్,మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రకృతి మాతను ఆరాధిస్తూ కార్తీక వనసమారాధనను ఘనంగా జరుపుకోవడం మన సాంప్రదాయ సంస్కృతిలో అంతర్భాగమని జిల్లా కలెక్టర్ జి. రాజ కుమారి అన్నారు. శనివారం నాడు డోన్ మండలం నగరవనంలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనసమారాధనోత్సవం భక్తి శ్రద్ధల మధ్య మిగతా 2లో

## 12న ప్రజా ఉద్యమం


పోస్టర్లు విడుదల చేస్తున్న ఎస్‌వి మోహన్ రెడ్డి, విజయ మనోహరిలు

**కర్నూలు స్పోర్ట్స్/కల్లూరు, మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12వ తేదీన ప్రజా ఉద్యమం నిర్వహిస్తున్నట్లు కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్, వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్ రెడ్డి అన్నారు. శనివారం వైసిపి పార్టీ కార్యాలయంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 12న జరుగనున్న ప్రజా ఉద్యమ పోస్టర్లను ఎస్‌వి మోహన్ రెడ్డి, వైసిపి మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌వి విజయ మనోహరిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి కర్నూలు అబ్జర్వర్ హర్షవర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పోస్టర్లు ఆవిష్కరించిన కాటసాని రాంభూపాల్ రెడ్డి :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12వ తేదీన జరిగే ప్రజా ఉద్యమ పోస్టర్లను వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి మిగతా 2లో

## కోర్టుకానిస్టేబుల్ విధుల పై సమీక్ష సమావేశం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** కోర్టు కానిస్టేబుల్ విధులు, సీసీ నెంబర్ల, సమన్స్, వారెంట్‌లు అమలు తదితర విషయాలపై జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ సిబ్బందికి దిశ నిర్ధేశంచేశారు. శనివారం నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా నేర ఘణాంకాల సేకరణ, విశ్లేషణ, నిర్వహణ, సంస్థ (డీసీఆర్‌బీ) పోలీస్ అధికారుల సమక్షంలో జిల్లాలోని కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు మానిటరింగ్ సిస్టం అధికార సిబ్బందితో స్థానిక పోలీస్ కన్ఫరెన్స్ హాల్‌లో పెండింగ్ కేసుల స్థితిగతులపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోర్టు కానిస్టేబుల్‌లు మిగతా 2లో


సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ సునీల్ షెరాన్

# గొప్ప తత్వ వేత్త శ్రీ భక్త కనకదాసు

(మొదటి పేజీ తరువాయి)

ఆ కాలంలో  చిన్న కులాల వారిని చిన్నచూపు చూసేవారని, దాన్ని తన భక్తితో కనకదాసు ఆదిగమించారని ఆయన చెప్పారు.బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈరోజు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నామని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, వాటన్నిటిని బీసీ సామాజిక వర్గం వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించడమే ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)



రిబ్బన్‌కట్ చేస్తున్న మంత్రి టీజీ భరత్

ఆర్టీసి బస్సుల్లో సురక్షితంగా, సుఖవంతంగా ప్రయాణం చేయాలని కోరారు. ఈ బస్సులో ప్రమాదాలు జరిగినప్పుడు సేఫ్టీతో కూడిన సామాను అమర్చినట్లు తెలిపారు. ప్రధాని మోడీతో మాట్లాడి బస్సుల్లో ప్రమాదాలు జరిగినప్పుడు ఆటోమెటిక్ సేఫ్టీలు ఉండేలా బస్సులను తయారు చేసి అమర్చుకునే విధంగా అనుమతి ఇవ్వాలని కోరుతామన్నారు. అనంతరం ఆర్ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ఇంద్ర ఏసి బస్సులు కర్నూలు నుండి విశాఖ పట్నంకు ప్రతిరోజు మధ్యాహ్నం 2.45గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9గంటలకు విశాఖపట్నం చేరుకుంటుందన్నారు. అదేవిధంగా ప్రతిరోజు విశాఖ నుండి మధ్యాహ్నం 2.45గంటలకు బయలుదేరి మరుసటి రోజు 9గంటలకు కర్నూలు చేరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు-1డిపో మేనేజర్ సుధారాణి, 2డిపో మేనేజర్ కెఎం శర్మ, ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

# 12న ప్రజా ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని

ప్రారంభించారు. ప్రజా ఉద్యమం కార్యక్రమం కాటసాని ఇంటి నుండి కల్లూరు తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేయడం జరుగుతుందన్నారు. పాణ్యం నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కోర్టు కానిస్టేబుల్ విధులపై సమీక్ష సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సమయపాలన, నిబద్ధతతో పని చేయ్యాలన్నారు. ప్రతి కేసుకు సంబంధించిన పత్రాలు, సాక్ష్యాలు సమయానికి కోర్టులకు చేరేలా క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. సమన్స్, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించాలని, వాటి అమలుపై రిపోర్టులు సమర్పించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ జీవన్ గంగనాథ్‌బాబు, ఫింగర్ ప్రింట్ సబ్ ఇన్‌స్పెక్టర్ భరత్‌కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, కోర్టు లైసనింగ్ అధికారులు,  కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# మైనార్టీ సంక్షేమ దినోత్సవం వేడుకలకు మంత్రికి ఆహ్వానం



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో భారత రత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని మైనార్టి సంక్షేమ దినోత్సవం-2025 మరియు జాతీయ విద్యా దినోత్సవం వేడుకలను 2 నెల 11వ తేదీ ఉదయం 10 గంటలకు నంద్యాల మున్సిపల్ టౌన్ హాలులో ఘనంగా నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా మైనార్టి సంక్షేమ అధికారిణి సబిహా పర్విన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ మైనార్టి సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని మైనార్టిలు, విద్యావేత్తలు, ప్రజలు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అస్మద్దిన్, కాబోలు ఇలియాస్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కార్తీక వనసమారాధన

(మొదటి పేజీ తరువాయి)

సాంప్రదాయబద్ధంగా జరిగింది. ఈ కార్యక్రమ ంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, డోన్ ఆర్డీఓ నరసింహులు, ఆత్మకూరు ఆర్డీఓ శివనాగజ్యోతి, డిఎఫ్ఓ నాగమునేశ్వరి అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో జిల్లా కలెక్టర్, అధికారులు కలిసి నగరవనంలోని ఉసిరిక వృక్షానికి శోడోపచార పూజలు నిర్వహించారు. అనంతరం వనమహోత్సవం తరహాలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రకృతి మన జీవితానికి మూలమని... వనాలను ఆరాధించడం అంటే జీవన విలువలను కాపాడుకోవడమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అటవీశాఖ ఆధ్వర్యంలో ఈ పుణ్యమాసంలో కార్తీక వనసమారాధనను నగరవనంలో ఘనంగా నిర్వహించుకుం టున్నామన్నారు. ఇదే తరహాలో ప్రజలందరూ భక్తి భావంతో కార్తీక వనసమారాధ నోత్సవం నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలందరూ తమ గ్రామాల్లో వనమూల్యాలను



చెట్లకు నీరు పోస్తున్న కలెక్టర్ రాజకుమారి గణియా

కాపాడుతూ, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్క నాటే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతులను ఆకట్టుకున్నారు. వనమిత్ర, గ్రీన్ ఇండియా వంటి పర్యావరణ సంకల్పాలను ప్రతిబింబించే పాటలు, నృత్యాలు వేదికను అలరించాయి. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన బృందాలకు కలెక్టర్, జెసిలు మెమెంటోలు అందజేశారు. అనంతరం విచ్చేసిన ఆహుతులకు ఉసిరిక వృక్ష ప్రసాద వితరణ గావించారు.

# ఏపిఆర్ఎస్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్కిల్ కాంపిటేషన్ పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల బృందం

**పత్తికొండ, మేజర్ న్యూస్:** కర్నూలు జిల్లా స్థాయి స్కిల్ కాంపిటేషన్ లో ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల ఐటి/ఐటిఈఎస్ ట్రేడ్ ఒకేషనల్ విభాగం అద్భుతమైన ప్రతిభ కనబరిచి మూడవ బహుమతిని సాధించింది. జిల్లాలో మొత్తం 300కుపైగా ప్రాజెక్టులు పోటీలో పాల్గొనగా,  ఏపిఆర్ఎస్ పత్తికొండ విద్యార్థులు రూపొందించిన ఆటోమెటిక్ స్మోక్ డిటెక్టర్ అండ్ ఆన్లాక్ డోర్స్ ఓపెన్ ప్రాజెక్టు మూడవ స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ ప్రాజెక్టును 10వ తరగతి విద్యార్థులుజాకీర్, మల్లికార్జున,అఖిల్ కుమార్‌రెడ్డి రూపొందించగా, వీరికి వృత్తి విద్య ఉపాధ్యాయులు అమల, మనోహార్ సాంకేతిక మార్గదర్శకత్వం అందించారు. విజయం సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు,రామాంజ నేయులు నాయక్, అధ్యాపక బృందంఅభినందించారు. ఈకార్యక్రమంలోజిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, జిసిడిఓ మేరీ స్నేహాలత, వీసీలు ప్రతాప్‌రెడ్డి, విక్రమ్ ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకులు విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి, సృజనాత్మకతను అభినందించారు. ఈ సందర్భంగా డిఈఓ శామ్యూల్ పాల్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు అధునిక సాంకేతికతలో ముందంజలో ఉండడం గర్వకారణం. ఇలాంటి ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయిలో కూడ విజయాలు సాధిస్తాయన్నారు.

# స్కిల్ కాంపిటేషన్‌లో జడ్పీ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ఈనెల 7 వ తేదీన కర్నూల్ నందు పి.ఎం స్కూల్స్ పరిధిలోని పాఠశాలలకు స్కిల్ కాంపిటీషన్లో పెద్దకడబూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన  10 వ తరగతి విద్యార్థులు ఖాదర్ భాష, చిన్నలు,ఆర్. ఎఫ్. ఐ. డి ఓటింగ్ మిషన్ (ఎలక్ట్రానిక్ ట్రేడ్) అనే అంశంపై జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సంపాదించి,అలాగే రాష్ట్రస్థాయికి ఎన్నిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాజేశ్వరి అభినందనలు తెలిపారు. శనివారం పెద్దకడబూరులో అమె విలేకరులతో మాట్లాడుతూ "నేటి విద్యార్థులలో నైపుణ్యాల ఆవశ్యకత ఎంతైనా ఉంది అంటూనైపుణ్యాలు విద్యార్థులలో ఉంటే ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, నేటి యువతలో నైపుణ్యాలు లేమి ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయని కాబట్టి నేటి విద్యార్థులు అయిన రేపటి పౌరులలో నైపుణ్యాలను  పెంపొందించుకునేటట్లు విద్యార్థిని, విద్యార్థులు  కృషి



చేయాలన్నారు. అదేవిధంగా ఇలాంటి పోటీలలో పాల్గొనడం వలన విద్యార్థులలో పోటీ తత్వం, నైపుణ్యాభివృద్ధి జరుగుతుందని" తెలియజేశారు. గైడ్ టీచరుగా వ్యవహరించిన ఉపాధ్యాయులు సుధాకర్‌ని ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

# మంత్రి ఫరూక్, ఫిరోజ్‌లను వనభోజనానికి ఆహ్వానించిన రజక సంఘం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫయాజ్‌లను అఖిల భారత రజక సేవా సంఘం నాయకులు కార్తీక వనభోజనానికి ఆహ్వానించారు. ఈ నెల 16న రజక సంఘం ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి నంద్యాల ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ధోబి మహాసంఘ్ రాష్ట్ర అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు మాట్లాడుతూ పట్టణంలోని రజక సోదర సోదరీమణులు అందరు వనభోజనానికి హాజరుకావాలని కోరారు. ఈ వనభోజన కార్యక్రమంలో రాష్ట్ర రజక కార్పోరేషన్ చైర్మెన్ సావిత్రి, డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మెన్, ఉపాధ్యాయులు, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. అలాగే 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన రజక విద్యార్థులను సన్మానించి మెమెంటోలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు మద్దిలేటి, కార్యదర్శి కానాల నాగరాజు, వెంకటన్న, జిల్లెల్ల ప్రసాద్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




మంత్రిని ఆహ్వానిస్తున్న రజక సంఘం నాయకులు

# హాలహర్వి లో టీడీపీ కార్యాలయం ప్రారంభం..

-భక్త శ్రీకనకదాసు జయంతి వేడుకల్లో పాల్గొన్న వైకుంఠం జ్యోతి...


టీడీపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతిని సన్మానిస్తున్న దృశ్యం

**హాలహర్వి, మేజర్ న్యూస్ :** హాలహర్వి మండలం లో పలు గ్రామాల్లో భక్త శ్రీ కనకదాసు జయంతి వేడుకల్లో టీడీపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్త కనకదాసు గొప్ప గాయకుడు అని కుల,మతాలకు అతీతంగా నాటి కాలంలో తన గేయాల చేత చైతన్య పరిచారని అన్నారు. అంతకుముందు మండల కేంద్రం హాలహర్వి లో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బీసీలనుగుర్తించిన పార్టీ టీడీపి అని అందుకే వాల్మికి, కనకదాసు జయంతి వేడుకలను ప్రభుత్వమే నిర్వహిస్తుందని అన్నారు.రాష్ట్రంలో సుభిక్ష పాలన జరుగుతుంటే వైసిపి నాయకులు ఓర్వలేక రోజుకొక కుట్రలు చేస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మెన్ బిల్లేకల్లు వెంకటేశ్వర్లు, పాల్ రెడ్డి,ప్రకాష్,శ్రీధర్,మారుతి, నిట్రవట్టి లక్ష్మన్న,బసవరాజు, వీరనాగప్ప, తిప్పేస్వామి, హనుమంతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రి సూపరింటెండ్ంట్‌గా బాధ్యతలు స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ ఆదినాగేష్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి నూతన సూపరింటెండ్ంట్‌గా డాక్టర్ అది నాగేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఆదోని ఏరియా ఆస్పత్రిలో డాక్టర్‌గా విధులు నిర్వహిస్తూ సూపర్డెంట్ గా ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి బాటలో నడుపుతానని, రోగులకు అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బందితో పాటు అందరి సహాయ సహకారాలతో ఆసుపత్రిని ఒక మంచి గుర్తింపు తెచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులు మల్లికార్జున, చిరంజీవి, చంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్ విష్ణు, సిబ్బంది దొరబాబు తదితరులు సూపర్డెంట్ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని డిసిహెచ్ఎస్ లలిత తనిఖీ..


ఆసుపత్రిలోని వార్డులను తనిఖీ చేస్తున్న డిసిహెచ్ఎస్ లలిత

**డోన్, మేజర్‌న్యూస్‌:** డోన్ ప్రభుత్వ ఆసుపత్రిని నంద్యాల జిల్లా డిసిహెచ్ఎస్ లలిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రి పరిసరాలను, వార్డులను, ల్యాబ్‌లను, ఔషధ కేంద్రాన్ని, మాతా శిశు, ఆయా విభాగాలను ఆమె తనిఖీలు చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్ల విధులు, సిబ్బంది హాజరు వంటి అంశాలపై విచారించారు. ఆమెతో పాటు ఆసుపత్రి వైద్యులు రమ్యశిల్ప, హనీఫ్, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

# డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం


అన్నదానంలో భోజనాలు వడ్డిస్తున్న కుటుంబ సభ్యులు, స్ఫూర్తి సభ్యులు

**డోన్, మేజర్‌న్యూస్‌:** పట్టణానికి చెందిన స్వర్గీయ తలారి విష్ణు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం డోన్ ప్రభుత్వ ఆసుపత్రి నందు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం వైద్యం కోసం వచ్చిన ఎంతోమంది గ్రామీణ, పట్టణ ప్రజల ఆకలి తీర్చారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన కీశే.విష్ణు కుటుంబ సభ్యులకు స్ఫూర్తి సేవా సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మోహన్, మిత్ర బృందం, స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, వాల్మీకి సురేష్, ఉప్పర్లపల్లి భాస్కర్, నారాయణస్వామి, మహమ్మద్, శివయ్య, మౌలాలి, అంబులెన్స్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# డస్ట్ బిన్లు లేక పారిశుద్ధ్య కార్మికుల ఇక్కట్లు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు చెత్త సేకరణ కోసం కనీసం చెత్తబుట్టలు కూడా చాలినన్ని లేకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్లాస్టిక్ డస్ట్ బిన్లు అన్ని చిల్లులు పడి పాడయి పోవడంతో విధి లేని పరిస్థితులలో కార్మికులు సంచులలో చెత్తను సేకరిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కమిషనర్, శా నిటరీ ఇన్స్పెక్టర్ లు వెంటనే స్పందించి పారిశుద్ధ కార్మికులకు చెత్తబుట్టలు సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.



సంచుల్లో చెత్తను వేసుకుంటున్న దృశ్యం

# సైన్స్ ఎగ్జిబిషన్‌లో మెరిసిన రిడ్జ్ స్కూల్ విద్యార్థులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** విశాఖపట్నంలో జరిగిన సీబీఎస్ఈ రీజినల్ లెవల్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో రిడ్జ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి నేషనల్ లెవెల్‌కి ఎంపికైటనల్లు సిఈఓ గోపినాథ్, కోసిఈఓ సౌమ్య గోపినాథ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు బ్రెయిన్ బ్యాగ్ అనే వినూత్న సైన్స్ ప్రాజెక్టును రూపొందించారన్నారు. ఈ బ్రెయిన్ బ్యాగ్ ముఖ్య ఉద్దేశ్యం పిల్లలు పాఠశాలకు మోసుకెళ్లే అధిక బరువైన బ్యాగ్‌ల వల్ల కలిగే శరీర వంకరలను తగ్గించడం మాత్రమే కాకుండా విద్యార్థుల


విద్యార్థులను అభినందిస్తున్న సిఈఓ, కో సిఈఓ

భంగిమ సరిగా లేనప్పుడు హెచ్చరిక ఇవ్వడం ద్వారా వారిలో ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడం, సాంకేతికతను సౌకర్యంతో మేళవిస్తూ ఈ స్మార్ట్ బ్యాగ్ బరువును సమానంగా పంపిణీ చేయడంతో పాటు సెన్సర్ల ద్వారా విద్యార్థి తగిన రీతిలో బ్యాగ్ మోస్తున్నాడో లేదో గుర్తించి అలర్ట్ చేస్తుందన్నారు. ఇది రిడ్జ్ స్కూల్ ప్రోత్సహించే ఆలోచన, సృజనాత్మకత, సమస్యల పరిష్కార దృక్పథానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ విజయానికి మార్గదర్శకులైన సీతా మహాలక్ష్మి, మహాలక్ష్మి, హరికృష్ణ, సుల్తాన్ బాషాలు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీశారన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపల్ రాజ్ కమల్ మాథ్యూస్ తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన విద్యార్థి ప్రత్యక్షం

-కేజీబీవీ జూనియర్ కళాశాల పైన సేద తీర్చుకుంటున్న సుష్మా ప్రియ
-ఊపిరి పీల్చుకున్న కేజీబీవీ అధికారులు
-ఎస్ఐ సురేష్, జయప్ప గాలింపు చర్యలు అభినందనీయం



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల విద్యార్థిని సుష్మా ప్రియ అదృశ్యం మయింది. శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల నుండి బయటికి వెళ్లిపోయిన సుష్మా ప్రియ, శనివారం నాలుగు గంటల సమయంలో జూనియర్ కళాశాల పైన ప్రత్యక్షం కావడంతో కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల ఎస్ ఓ, ఉపాధ్యాయులు ఉపాధ్యాఎతర సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. సుష్మా ప్రియ అదృశ్యమైన క్షణం నుండి, చాగలమర్రి ఎస్సై సురేష్, ఆళ్లగడ్డ టౌన్ ఎస్ఐ, జయప్ప సిబ్బంది గాలింపు చర్యలు అభినందనీయము. వివరాల మేరకు సుష్మ ప్రియ శుక్రవారం తోటి విద్యార్థులు యోగా చేస్తున్న సమయంలో ప్రధాన గేటు నుండి బయటకు పోవడం జరిగిందని అప్పట్నుండి విరామం లేకుండా గాలింపు చేపట్టారు. సుష్మా ప్రియ ఎవరు చూడకుండా కళాశాలపైకి వెళ్లి అక్కడ విశ్రాంతి తీసుకుంటుందా, లేక నిన్న ఉదయం అక్కడే వెళ్లి బస్సు తీసుకుంటుందా అనే విషయం అర్థం కావడం లేదు. సుష్మా ప్రియ మానసిక స్థితి సరిగా లేనందు వల్ల ఎల్లిపోయిందని ఉపాధ్యాయ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది వివరించారు. గత వారం మన స్థితికి స్థితి సరిగా లేక వారి ఊరికి వెళ్లిపోవడంతో తల్లిదండ్రులు తీసుకువచ్చి విడిచిపెట్టి వెళ్లడం జరిగింది. విద్యార్థి అదృశ్యమైన మరు క్షణం నుండి కేజీబీవీ ఉన్నతాధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు కల్పించుకొని గాలింపు చర్యలు చేపట్టడంతోశనివారం నాలుగు గంటల సమయాల్లో కళాశాల పైన ప్రత్యక్షమైంది. విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సామ్యూల్, కేజీబీవీ ఏసీపి హేమంత్ కుమార్, జి సి డి ఓ నాగ సువచల, సుష్మ ప్రియ విచారించారు. ఎస్సై సురేష్ జయప్ప ఉన్నతాధికారులు అభినందించారు. ఎంఈఓ అనురాధ న్యాయతుల్లా కేజీబీవీఎస్ఓ స్వప్న తదితరులు ఉన్నారు.

**షోకాజ్ నోటీసులు :** విద్యార్థి ని సుష్మా ప్రియ అదృశ్యంపై జిల్లా అధికారులు కేజీబీవీ ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయురాలు, వాచ్ ఉమెన్ కు సోకాజ్ నోటీసులు ఇచ్చారు.

# హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

**దేవనకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో ఉన్నటువంటి బిసి బాలుర వసతి గృహాల యందు శనివారం వైద్యాధికారిణి అరుణ జ్యోతి వైద్య సిబ్బందితో కలిసి 398 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఇందులో గజ్జి,తామర,ఫంగస్ ఇన్ఫెక్షన్,పుండ్లు, దగ్గు,జలుబులతో ఇబ్బందులు పడుతున్న 63 మంది విద్యార్థుకు మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారిణి అరుణ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత శీతాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నిత్యం వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు.భోజన సమయంలో తప్పకుండా చేతులను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.అలాగే హాస్టల్ విద్యార్థులకు వార్డెన్ అందుబాటులో ఉంటూ వారికి స్నానపు గదులు,విశ్రాంతి గదులు పరిశుభ్రంగా ఉంచి వారికి తగిన నియమాలు పాటించేలా చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ కోటేశ్వరావు ఆరోగ్య విస్తరణ అధికారి రంగస్వామి,ఆరోగ్య


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కార్యకర్త నాగవేణి,యంఎల్‌హెచ్‌పి శ్రీవాణి,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కలలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటిసంతకాల సేకరణ

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేస్తున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ కారం నాగరాజు పేర్కొన్నారు. శనివారం పందికోన గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఆదేశాల మేరకు కోటి సంతకాల కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం


సంతకాలు సేకరిస్తున్న వైసీపీ నాయకులు

మెడికల్ కాలేజీలను పిపిపి పద్ధతిని అనుసరించి పెట్టుబడుల దారుల చేతుల్లోకి మెడికల్ కాలేజీల్ని ఇవ్వడం జరుగుతుంద న్నారు. ఈ పద్ధతి వలన పేద విద్యార్థులు డాక్టర్ కావడానికి అవకాశం కోల్పోతారని ప్రభుత్వం ఈ పద్ధతిని ఉపసంహరించుకో వాలన్నారు. మల్లికార్జు న నాయుడు, రవి కుమార్, మాజీ సర్పంచ్ నారాయణస్వామి, ఆది నారాయణ, ఉచ్చీరప్ప, నాగేష్, కుశల న్న, కారం రామచంద్ర, పాండు, పాల్గొన్నారు.

# వీరాంజనేయ స్వామి దేవాలయంలో అన్న సంతర్పణ

**కర్నూలు, మేజర్‌న్యూస్ :**
నగరంలోని బళ్లారి చౌరస్తా శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ దీక్ష స్వాములకు అన్న సంతర్పణ చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 8 నుండి 30వ తేదీ వరకు హనుమాన్ దీక్ష స్వాములకు అన్న సంతర్పణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారికి శ్రీ వీరాంజనేయ స్వామి అనుగ్రహం, ఆయురారోగ్యాలు కలగాలని ఆ భగవంతుడిని కోరుకున్నారు.



సూర్య
ఆదివారం| 09 నవంబరు 2025

# మెడికల్ కాలేజీలప్రైవేటీకరణకు ప్రజల్లో వ్యతిరేకత..

**-మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డి**

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటు విధానాన్ని ప్రజలు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నారని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం రుద్రవరంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్న కారణంగా ప్రజల మద్దతు కొరకు కోటి శతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూకోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి ఉత్సాహంగా సంతకాలు స్వచ్ఛందంగా చేస్తున్నారన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పథకం పెట్టారన్నారు. ఆయన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక అడుగు ముందుకేసి అమ్మ ఒడి ఫీజు రియంబర్స్మెంట్ తోపాటు మెడికల్ విద్యను ప్రవేశపెట్టారన్నారు. అందులో భాగంగా 17 మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారన్నారు. ఇప్పటికీ 8పూర్తి అయ్యాయన్నారు. ఇంకా 10 కాలేజీలు పూర్తికావాల్సి ఉందన్నారు. పూర్తిగా తయారైన పులివెందుల మెడికల్ కాలేజ్ ని 50 సీట్లు కేంద్రం కేటాయిస్తే వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం వద్దని వ్యతిరేకిచ్చిందన్నారు. నారాయణ చైతన్య కాలేజీలో యాజమాన్లతో కుమ్మక్కై ఎకరా వంద రూపాయలు చొప్పున అమ్మేయడానికి సిద్ధపడ్డారని ఆయన



ఆరోపించారు. ఇవే కాక రాష్ట్రంలో రైతులకు పంటకు మద్దతు ధర లేదని తుపానుతో నష్టపోయిన రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకపోగా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వలేమని ప్రభుత్వము పూర్తిగా రైతు వ్యతిరేకి ప్రభుత్వంగా మారిందన్నారు. స్కాముల ప్రభుత్వంగా మారిందని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీమాజీ చైర్మన్ వైసిపి సీనియర్ నాయకులు గంధం రాఘవరెడ్డి, ఎంపీపీ బాలస్వామి, మండల వైసీపీ కన్వీనర్ ప్రసాద రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ఎర్రం నర్సిరెడ్డి, పాణ్యం నాగేష్,సూలంప్రభాకర్, జయరాముడు,కాంతారెడ్డి,మదర్ సాహెబ్, రమణారెడ్డి, టిఏ నరసింహారావు, జాకీర్ హుస్సేన్, గఫూర్ సాహెబ్, బాలేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమన్వయంతో వైకాపాను బలోపేతం చేస్తాం

**-జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మురారిరెడ్డి ఘన సన్మానం**



**ఎమ్మిగనూరు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** వైకాపా శ్రేణులు అందరూ కలిసికట్టుగా ముందుకెళ్తూ జిల్లాలో వైకాపాను బలోపేతం చేయడానికి కృషి చేస్తామని జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు మురారి రెడ్డి, ఎమ్మిగనూరు యువజన విభాగం అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్ లు పేర్కొన్నారు. కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులుగా ఇటీవలే నియమితులైన కె.ఆర్. మురహరి రెడ్డి శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని కెఆర్ మురహరి రెడ్డి నివాసంలో ఎమ్మిగనూరు మునిసిపల్ వైస్ చైర్మన్ని,యోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు, పట్టణ 16వ వార్డు ఇంచార్జ్ బి. బజారి రెడ్డి , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బి. బసిరెడ్డి , పట్టణ 15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్ , ఆయనకు హృదయపూర్వకంగా ఘనంగా పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా డి నజీర్ అహమ్మద్ మాట్లాడుతూ, మురహరి రెడ్డి పార్టీ పట్ల నిబద్ధత, సేవా భావం కలిగిన నాయకుడని, ఆయనకు వచ్చిన ఈ నియామకం కర్నూలు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారు. పార్టీ కార్యకర్తలను సమన్వయం చేస్తూ,వైయస్ జగన్ అన్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ వివరించడంలో ఆయన పాత్ర ముఖ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కొత్త జిల్లా ఉపాధ్యక్షుడు కె.ఆర్. మురహరి రెడ్డి మాట్లాడుతూ, , మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలతో, ప్రజా సేవ పట్ల నిబద్ధతతో పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తాను. కర్నూలు జిల్లా మొత్తం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శక్తిని మరింత విస్తరించడమే నా లక్ష్యం," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు . యండి. షరీఫ్ కర్నూలు జిల్లా కార్యదర్శి,కదిరికోట రాజ్ కుమార్ , సోషల్ మీడియా సభ్యులు జశ్వంత్ ,నజీర్ యూత్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఉభయ తెలుగు రాష్ట్రాల యూరాలజీ సదస్సు ప్రారంభం

**పాల్గొన్న 300 మంది యూరాలజీ వైద్యులు**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** నంద్యాల,కర్నూలు జిల్లాల యూరాలజీ సంఘాల సంయుక్త నిర్వహణ లో నంద్యాల లో శనివారం ప్రారంభమైన ఉభయ తెలుగు రాష్ట్రాల రెండు రోజుల జెనిటో యూరినరీ సర్జన్స్ సొసైటీ (జననేంద్రియ మూత్ర సంబంధిత శస్త్ర చికిత్స నిపుణుల సొసైటీ) రాష్ట్రస్థాయి సదస్సు.స్థానిక సౌజన్య కన్వెన్షన్ సెంటర్ లో శనివారం సాయంత్రం ఉభయ తెలుగు రాష్ట్రాల యూరాలజీ సంఘం అధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్ అధ్యక్షతన,కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్,నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య,నిర్వాహక కార్యదర్శి డాక్టర్ భార్గవ్ వర్ధన్ రెడ్డిల నిర్వహణ లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో విశ్రాంత ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్, ఉభయ తెలుగు రాష్ట్రాలలో యూరాలజీ కి ఆద్యులు డాక్టర్ విక్రమ సింహా రెడ్డి,దక్షిణ భారత యూరాలజీ వైద్యుల సంఘం కార్యదర్శి డాక్టర్ చంద్ర మోహన్,ఐ.ఎమ్.ఏ.రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అతిధులుగాపాల్గొని జ్యోతిప్రజ్వలనచేసిసదస్సు ప్రారంభించారు. ముఖ్య అతిథి డాక్టర్ విక్రమసింహా రెడ్డి మాట్లాడుతూ యూరాలజీ విభాగంలో గత దశాబ్ద కాలంలో అధునాతన వైద్య విధానాలు, పరికరాలు అందుబాటులోకి వచ్చాయని తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అవకాశం వచ్చిందన్నారు. దక్షిణ భారత యూరాలజీ సంఘం కార్యదర్శి డాక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ యూరాలజీలో కూడా కృత్రిమ మేధ వినియోగంతో అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేయడానికి ఆస్కారం ఏర్పడిందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల యూరాలజీ సంఘం అధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ గతంలో నగరాలకే పరిమితమైన యూరాలజీ వైద్యం నేడు చిన్న పట్టణాలలో కూడా అందుబాటులోకి రావడం హర్షనీయమన్నారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్య సదస్సుల ద్వారా వైద్యులు వైద్యరంగంలో వస్తున్న నూతన విధానాలు, ఆధునిక మార్పులపై అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ఉపయోగపడుతుందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఆంధ్ర ప్రదేశ్ లో పేద ప్రజలకు యూరాలజీ సేవలు అందుతున్నాయని గుర్తు చేశారు. ఉభయ తెలు గు రాష్ట్రాల యూరాలజీ సంఘం( సోగస్) కార్యదర్శి డాక్టర్ శ్రీని వాస్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలు ప్రత్యేక రాష్ట్రాలుగా కొనసా గుతున్నప్పటికీ యూరాలజీ సంఘం ఐక్యతతో కొనసాగుతూ వివిధ ప్రాంతాలలో ప్రాంతీయ, రాష్ట్రస్థాయి సదస్సులు నిర్వహిస్తున్నామ న్నారు.నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య మాట్లాడుతూ కర్నూలు, నంద్యాల జిల్లాల యూరాలజీ సంఘాల సంయుక్త నిర్వ హణలో నంద్యాలలో సదస్సు నిర్వహించుకోవడం సంతోషకరమ న్నారు.నిర్వాహక కమిటీ కార్యదర్శి డాక్టర్ భార్గవ్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తనతో పాటు డాక్టర్ జై బాబు రెడ్డి ,డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ దాసరి రమేష్ ,నంద్యాల వైద్యుల సంఘం సహకారం తో నంద్యాలలో మొట్టమొదటిసారిగా సూపర్ స్పెషాలిటీ రాష్ట్రస్థా యి ఉభయ రాష్ట్రాల సదస్సు నిర్వహించడం నంద్యాలకు గర్వకారణంఅన్నారు.నంద్యాలలో యూరాలజీ విభాగంలో మూత్రపిండాలు, మూత్రాశయ,మూత్ర నాళ,జననేంద్రియ జబ్బులకు అత్యంత ఆధునిక వైద్య వసతులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ విక్రమసింహారెడ్డి ,డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ రవి కృష్ణ, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులుగా పాల్గొన్న డాక్టర్ పనిల్ కుమార్లను నిర్వాహకకమిటీఘనంగా సత్కరించారు.



# కనకదాసు ఆదర్శప్రాయుడు

**-నివాళులర్పించిన ఎమ్మెల్యే బీవీ**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** భక్త కనకదాసు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం, అనుసరణీయమని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే బీవీ నివాసంలో ఎమ్మెల్యే బీవీ. జాయినాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో భక్త కనకదాస జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ భక్త కనకదాస గొప్ప భక్త కవి, సంగీతకారుడు, తత్వవేత్త అని తెలిపారు. భక్త కనకదాస తనకీర్తనలు,రచనలు ద్వారా సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు కృషిచేయడతో పాటు, సాక్ష్యాత్తు దైవాన్నే తన వైపు తిప్పుకున్నారన్నారు. అలాంటి మహానీయుడని జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండువగా నిర్వహించడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, మండల కన్వీనర్ కేటీ వెంకటేష్, టీడీపీ నాయకులు రంగస్వామి గౌడ్, దాదా సాహెబ్, అబ్దుల్లా, తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కనకదాసు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీవీ

# టీకాలతోనే ఆరోగ్యం

**:- ప్రతిఒక్కరు టీకాలు వేయించుకోవాలి**

**:- కిమ్స్ కడల్స్ ఆసుపత్రి కన్సల్టెంట్ నియోనటాలజిస్ట్డా.ఎన్ భారతి**

**కర్నూలు, మేజర్న్యూస్ :** వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్సలు చేయించుకుంటారు కానీ ఆ వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే టీకాలు వేయించుకోవడం చాలా ముఖ్యమని, టీకాలతోనే ఆరోగ్యంగా ఉంటారని కిమ్స్ కడల్స్ ఆసుపత్రి కన్సల్టెంట్ నియోనటాలజిస్ట్డా.ఎన్ భారతి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ ప్రజల్లో టీకాలపై చాలా అపోహలు ఉన్నాయని టీకాలు వేయించడం ద్వారా జ్వరాలు రావడం, బలహీనత పడుతారనే అపోహలతో టీకాలకు దూరంగా ఉంటున్నారన్నారు. ఇందుకోసం ప్రపంచవ్యాప్తంగా నవంబరు 10న అంతర్జాతీయ టీకాల దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా టీకాల ప్రాముఖ్యతను పట్టణ, గ్రామీణ ప్రాంతాల వరకు వివిధ కార్యక్రమాల ద్వారా తెలియజేస్తారన్నారు. ఈ ఏడాది అందరికీ రోగనిరోధకత మానవులకు సాధ్యమే అనే థీమ్తో ముందుకు వెళ్తున్నామన్నారు.



కిమ్స్ కడల్స్ కన్సల్టెంట్ నియోనటాలజిస్ట్డా.ఎన్ భారతి

# భక్తిశ్రద్ధలతో గౌరమ్మదేవికి ప్రత్యేక పూజలు



గౌరమ్మకు పూజలు నిర్వహిస్తున్న మహిళలు, హారతులతో బయల్దేరుతున్న చిన్నారులు

**ఆదోని, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో గౌరమ్మదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం గౌరి పౌర్ణమి మూడు రోజుల అనంతరం అమ్మవారి దేవాలయాలను విగ్రహాలను పూలతో అలంకరించి మహిళలు చక్కెర హారతులతో, పింటి వంటకాలతో నైవేద్యం సమర్పించారు. అనంతరం బాణ సంచ కాల్చి సంబరాలు నిర్వహించారు. చిన్నారులను ప్రత్యేకంగా అలంకరించి గౌరి నోములు చేశారు. ఆయా గౌరి దేవి విగ్రహాల వద్ద భక్తుల సందడి నెలకొంది.

# ఓపెన్ స్కూల్ విద్యార్థులు పోటీతత్వం అలవరచుకోవాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్ :** ఓపెన్ స్కూల్ విద్యార్థులు పోటీతత్వం అలవరచుకుని విజేతలుగా నిలవాలని ఓపెన్ స్కూల్ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ గోవింద నాయక్ అన్నారు. శనివారం స్థానిక మేఘన ఓపెన్ స్కూల్లో నిర్వహించిన విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూల్లో విద్యనభ్యసించిన విద్యార్థుల్లో చాలామందికి కొన్ని అపోహలు ఉన్నాయని వీటిని తొలగించాల్సిన బాధ్యత ఓపెన్ స్కూల్ యాజమాన్యాలపై ఉందని చెప్పారు. రెగ్యులర్ విద్యార్థులతో పోల్చుకుంటూ ఓపెన్ స్కూల్ విద్యార్థులు తమను తాము తక్కువ చేసుకుంటూ ఉంటారని ఆయన చెప్పారు. విద్యను అభ్యసించడంలో రెగ్యులర్, ఓపెన్ అనే తేడా విద్యారంగంలో లేదని అన్నారు. ఓపెన్ స్కూల్లో చదివిన కొన్ని వేలమంది విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సిలో ఎంపికై టీచర్ ఉద్యోగాలు పొందారన్నారు. మేఘన ఓపెన్ స్కూల్ కరస్పాండెంట్ విజయ రాఘవేంద్ర మాట్లాడుతూ తమ స్కూల్లో చదివిన విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం అధికంగా ఉందని చెప్పారు. అనంతరం స్కూల్ యాజమాన్యం గోవింద నాయక్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ నిర్వాహకులు రహిమాన్, రియాజున్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.




గోవింద నాయక్ను సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

# ఆదోని నుండి శబరిమలకు సైకిల్ యాత్ర

– గురుస్వామి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రయాణం..



శబరిమలకు సైకిల్ యాత్ర కొనసాగిస్తున్న అయ్యప్ప స్వాములు

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని నుండి శబరిమలకు సైకిల్ యాత్రగా అరవసారి బయలుదేరుతున్నట్లు గురుస్వామి రమేష్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని ఆశ్వర్థ లక్ష్మి నారాయణ దేవాలయంలోని గురుస్వామి నాగనాథన గురువు గురువు, కోర్టు గుడి దేవాలయం నుండి బిచ్చలి దేవేంద్ర గురుస్వామి ఆశీస్సులతో నలుగురు అయ్యప్ప స్వామి భక్తులు మండల దీక్ష స్వీకరించి ఇరుముడి కట్టుకొని సైకిల్ యాత్రకు బయలుదేరుతున్నట్లు తెలిపారు. అనంతరం ఆభయాంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సైకిల్ యాత్ర ఆంధ్రా, కర్ణాటక, తమిళనాడు మీదుగా కేరళ రాష్ట్రం చేరుకొని సుమారు 980కి.మీ., సైకిల్ యాత్రగా ప్రయాణం కొనసాగిస్తామన్నారు. రోజుకు 80నుండి 100కి.మీ., మేర 11రోజుల ఏకధాటి ప్రయాణం అనంతరం శబరిమలలో కొలువుదీరిన ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుంటామన్నారు. అందరూ బాగుండాలి. అందులో మేముండాలి కోరుకుంటూ, ఈ సైకిల్ యాత్ర కొనసాగిస్తున్నామన్నారు. ఈ యాత్రలో కమలే శ్రీధర్, సరోదే నవీన్, మంజు, వీరి యాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలని కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అయ్యప్ప నామస్మరణంతో దేవాలయ ప్రాంగణమంతా మార్మోగిస్తూ, సాధారణంగా సైకిల్‌యాత్రను సాగనంపారు.

# గోవర్ధనగిరిలో గంజాయి కలకలం..

వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఎస్సై ఎం.నరేష్



లక్ష్మన్నను అదుపులోకి తీసుకున్న పోలీసులు, అధికారులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో గంజాయి కలకలం రేపిన సంఘటన శనివారం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ఎరుకలి లక్ష్మన్న గంజాయిని తీసుకొని పోతుండగా పోలీసు వారికి రాబడిన సమాచారం మేరకు వెల్దుర్తి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యుగంధర్, ఎస్సై ఎం.నరేష్, అగ్రికల్చర్ అధికారి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్, పోలీసు సిబ్బంది మండల పరిధిలోని మాదాపురం బస్టాపు వద్ద లక్ష్మన్న నుండి గంజాయిని స్వాధీనం చేసుకొని పంచాయితీదారుల సమక్షంలో పట్టుకొని అతని వద్ద నుండి పచ్చి గంజాయిని సీజ్‌చేసి ఆ వక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.నరేష్ తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట

బెస్త కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మల్లికార్జున

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** కూటమి ప్రభుత్వంలో బీసిలకు పెద్దపీట వేశారని రాష్ట్ర బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున అన్నారు. శనివారం కర్నూలు నగరంలోని కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో కురబల ఆశజ్యోతి ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ కనకదాసు 538వ జయంతిని కూటమి ప్రభుత్వం జిల్లా బీసి వెల్ఫేర్ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెస్త మల్లికార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బీసిలకు పెద్దపీట వేసిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బీసిల పక్షపాతి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాత బడుగు బలహీన వర్గాలకు కురబలకు అన్ని రంగాల్లోను అవకాశం కల్పించిందన్నారు. కూటమి ప్రభుత్వం కురుబల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కురువ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వెంకటరాముడు, డైరెక్టర్ కురువ శ్రీనివాసులు, శాలివాహన కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సుబ్బయ్య, బెస్త కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భాస్కరరావు, గొర్రెల పెంపకందారుల జిల్లా చైర్మన్ శ్రీనివాసులు, కురువ ధనుంజయ, సంఘం నాయకులు కురువ ఎల్లప్ప, అఖిల భారత బెస్త మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పిజి.వెంకటేష్, రాయలసీమ విద్యార్థి సంఘం నాయకుడు కురువ రవికుమార్, సంక్షేమ అధికారులు, కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న బెస్త మల్లికార్జున

# ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ లో ఘనంగా ఆర్ట్ ఎగ్జిబిషన్

-ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యార్థులు స్వయంగా గీసిన పలు రకాల చిత్రాలు
-విద్యార్థులను అభినందించిన డాక్టర్ వివేకానంద రెడ్డి, డాక్టర్ శ్రావణి
-విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లడమే ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ ధ్యేయం: పాఠశాల డైరెక్టర్ జె.కళ్యాణ్ కుమార్ రెడ్డి.





**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఎల్‌కెఆర్ గ్లోబల్‌స్కూల్‌లోఆర్ట్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్‌వివేకానందరెడ్డిడాక్టర్‌శ్రావణి హాజరయ్యారు. ఈ సందర్భంగాడాక్టర్ వివేకానంద రెడ్డి మాట్లాడుతూ పిల్లల యొక్క సృజనాత్మకతను చూసి ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే పిల్లలకు పుస్తకాల జ్ఞానం మాత్రమే కాకుండా పిల్లల యొక్క క్రియేటివిటీ మరియు వినూత్నమైన ఆలోచనలకు అవకాశం కల్పించడంలో ఎల్ కె ఆర్ స్కూల్ ముందుంటుంది అని అనడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. అలాగే పాఠశాల డైరెక్టర్ కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలను ఈ కాలానికి తగిన విధంగా అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లడంలో ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ ముందుంటుందని అన్నారు. ప్రతీ ఒక్కరిలో ఏదో ఒక కళ అంతర్గతంగా దాగి ఉంటుందనీ, దానిని బాల్యంలోనే గుర్తించి, వారికి ఆయా కళల్లో శిక్షణ ఇప్పించినట్లయితే వారు భవిష్యత్ లో గొప్ప పేరు సాధించే అవకాశం ఉందన్నారు. అందుకే తమ పాఠశాల పిల్లలలో అంతర్గతంగా దాగి ఉన్న చిత్ర కళా నైపుణ్యాలను అందరికీ తెలిసేలా ప్రదర్శించాలనే ఆలోచనతో ఈ ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాము ఊహించిన దాని కన్నా ఎక్కువ సంఖ్యలో పిల్లలు తమ తమ చిత్రాలను తీసుకొని రావడం ఆనందం కలిగించిందని, చిన్న వయసులోనే అద్భుతమైన చిత్రాలను గీసిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. తమ పాఠశాల ఎప్పుడు కూడా కేవలం విద్యార్థుల యొక్క చదువు పైనే శ్రద్ధ పెట్టకుండా, వారిలో దాగిన ఇలాంటి నైపుణ్యాలను మెరుగుపరిచే కార్యక్రమాలను కూడా ప్రోత్సహించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. డ్రాయింగ్స్, పెయింటింగ్స్, దేవతా మూర్తుల చిత్రాలు, సైన్స్ సంబంధిత చిత్రాలు థీమ్స్ పల్స్ ఆర్ట్ బాటిల్ ఆర్ట్ కాన్వాస్ పెయింటింగ్ ఇలా ఎన్నో రకాలైనటువంటి ఆర్ట్స్ కళలలో వారి యొక్క ప్రతిభ కనబరిచారని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎంతగానో సహకరించినటువంటి పాఠశాల యాజమాన్యానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కుక్కలు భౌ బోయ్..భౌ బోయ్

–గుంపులు గుంపులుగా జనావాసాలలో విచ్చలవిడిగా సంచారం..
–భయాందోళనలో ప్రజలు



పంచాయితీ పరిధిలోని గుంపులుగా తిరుగుతున్న కుక్కలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో కుక్కలు గుంపులు గుంపులుగా జనావాసాలలో విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. కుక్కలు గృహ సముదాయాలలో గుంపులుగా తిరుగుతున్న సమయంలో ప్రజలు, పిల్లలు, వృద్ధులపై దాడికి పాల్పడుతాయోనన్న భయాందోళనలో పంచాయితీ పరిధిలోని ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. అడపాదడపా అనేక ప్రాంతాలలో కుక్కలు చిన్నారులపై చేస్తున్న దాడులలో ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు అనేకం మనం చూస్తూ, వింటూనే ఉంటాం. కాని ఇంత జరుగుతున్నా, కుక్కలు ప్రజలపై దాడులు చేస్తున్నా వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ అధికారులు, సిబ్బంది మాత్రం వాటిని నివారించేందుకు ఎందుకు ప్రయత్నించడంలేదో తెలియని పరిస్థితిలో ప్రజలు మిగిలిపోతున్నారు. ఎప్పుడు, ఎక్కడ ఏ వార్డులో కుక్కలు ఎవ్వరిపై దాడి చేస్తాయో, ఎంతటి ప్రాణ నష్టం వాటిల్లితుందోనన్న భయాందోళనలో ప్రజలు జీవిస్తున్నారు.

**పందుల నివారణపై చర్యలు శూన్యమేనా.. :** వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో గతంలో పందుల స్వైరవిహారం అధికంగా ఉందంటూ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు గ్రామ పంచాయితీ అధికారులు పందుల యజమానులతో మాట్లాడి వాటిని పంచాయితీ పరిధిలో లేకుండా చూడాలని ఆదేశించారు. అయితే అధికారులు చెప్పినట్టుగానే వాటిని పంచాయితీకి దూరంగా వదిలేస్తున్నామంటూనే తిరిగి వాటిని నెమ్మదిగా గ్రామ పంచాయితీలోని ప్రజల గృహనివాసాల వద్దకు చేరుస్తున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. పందులను పట్టుకోవడానికి వచ్చిన వారు సైతం పందుల యజమానులతో కుమ్మక్కై వాటిని తిరిగి జనావాసాల మధ్య వదిలేయడం మరీ దారుణమని ప్రజలు మండిపడుతున్నారు. కావున వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ అధికారులు, సిబ్బంది ప్రజల ప్రాణాలను కాపాడటానికి కుక్కలు, పందుల బారి నుండి కాపాడాలని కోరుతున్నారు.

# పుష్కల్ అగ్రోపిక్ లిమిటెడ్ కంపెనీ ప్రారంభం



కంపెనీని ప్రారంభిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో పుష్కల్ అగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్‌ను శనివారం పత్తికొండ పట్టణంలో శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీ గత 30సంవత్సరాలుగా నాణ్యమైన సేంద్రీయ జీవన ఎరువులు మరియు అగ్రో కెమికల్స్ లాంటి అద్భుతమైన ఉత్పత్తులను రైతులకు అందిస్తూ, రైతుల యొక్క పురోగతికి, ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ, రైతన్నల మన్నలను పొందుతున్న ఏకైక సంస్థ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పుష్కల్ అగ్రోటెక్ లిమిటెడ్ 15వ రిటైల్ అవుట్ లెట్‌ను పత్తికొండలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషముగా ఉందని, అలాగే మా పుష్కల్ అగ్రిటెక్ సిబ్బంది రైతులు అందుబాటులో ఉండి రైతుల పంటలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. పత్తికొండ స్టోర్ మేనేజర్ సంజీవ్ కర్ణ, డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్, కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నేడు కొత్తూరులో అన్నప్రసాదం పంపిణీ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ఎన్‌జివోస్ కాలనీవాసులు కార్తీక మాసం సందర్భంగా కొత్తూరు సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరేళ్లుగా 10 వేల మందికి పైగా భక్తులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్‌జివోస్ కాలనీవాసులు, వివిధ ఉద్యోగుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ ఈఓ రామకృష్ణ, ఆలయ అర్చకులు, సిబ్బంది సహకారం మరువలేనిదని కాలనీవాసులు అన్నారు. స్వామి వారిని దర్శించి అన్నప్రసాదం స్వీకరించాలని వారు కోరారు.

APPSC,TGPSC
UPSC CIVIL SERVICES
EXAMS SPECIAL

# భారత దేశంలో స్థానిక ప్రభుత్వాలు

(గత వారం తరువాయి...)

అత్యంత వెనుకబడిన ప్రాంతాలలో ప్రజలు తమ సమస్యలు, అవసరాలను తామే గుర్తించడం, వాటి పరిష్కారానికి అవసరమైన మార్గాలను ఎంచుకొనే స్వేచ్ఛను ఇవ్వడం ద్వారా దేశంలో వినూత్న ఆలోచనలకు పునాదులు వేసినట్లయింది. అమెరికాకు చెందిన ఫోర్డ్ ఫౌండేషన్ సహకారంతో ప్రారంభించిన సాముదాయకాభివృద్ధి కార్యక్రమం గ్రామీణాభివృద్ధికి అత్యంత కీలకమైన వ్యవసాయాభివృద్ధి, నీటి పారుదల, పశు సంపద అభివృద్ధి, కుటీర పరిశ్రమల అభివృద్ధి, గృహ వసతి కల్పన, విద్య, ఆరోగ్యం, స్త్రీ, శిశు సంక్షేమం కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

సాముదాయకాభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చేసేందుకుగాను జిల్లాను బ్లాకులుగా విభజించారు. ఒక్కొక్క బ్లాకులో లక్ష జనాభా కలిగిన దాదాపు వంద గ్రామాలు ఉంటాయి. ఒక్కొక్క బ్లాకుకు ఒక బ్లాక్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో (ప్రస్తుతమున్న మండల అభివృద్ధి అధికారికి సమానం) విస్తరణాధికారులను నియమించడం జరిగింది. ఈ అధికారులు గ్రామీణాభివృద్ధికి అవసరమైన ఆధునిక అభివృద్ధి దాయక విధానాల గురించి ప్రజలకు తెలియచేయడం జరుగుతుంది. దీనికిగాను పది గ్రామాలకు ఒకరు చొప్పున ఒక గ్రామ సేవకుని నియమించడం జరిగింది. వీరు ప్రజలతో కలిసి తిరుగుతూ నిపుణులకు ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరించడం జరిగింది.

స్వల్ప వ్యవధిలో విస్తృత ప్రాంతంలో సామాజికాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు గాను 1953 అక్టోబర్ 2న జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టడం జరిగింది. ఒక విధంగా ఇది సాముదాయకాభివృద్ధి కార్యక్రమాన్ని దేశమంతటా విస్తరింపచేసేందుకు ఉద్దేశించిన పథకం అని చెప్పవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణాభివృద్ధికి దోహదంచేసే సేవా కార్యక్రమాలను చేపట్టారు. తద్వారా వ్యవసాయంలో అధిక దిగుబడినిచ్చే వంగడాల వాడకం, నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబించడం వంటి పరిజ్ఞానాన్ని గ్రామీణ ప్రజలకు అందజేయడం జరిగింది.

సాముదాయకాభివృద్ధి కార్యక్రమం, జాతీయ మరియు విస్తరణ సేవా కార్యక్రమం గ్రామీణాభివృద్ధికి దోహదపడేందుకు ప్రవేశపెట్టబడినప్పటికీ వివిధ కారణాల వల్ల వాస్తవంలో మాత్రం ఈ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో విజయవంతం కాలేకపోయాయి. ముఖ్యంగా స్థానిక ప్రజలు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన, వాటి అమలులో భాగస్వాములు కాకపోతే అవి విజయవంతం కావని ఈ కార్యక్రమాల అనుభవాల వల్ల వెల్లడయ్యింది.

సాముదాయకాభివృద్ధి కార్యక్రమం మరియు జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకుగాను తీసుకోవాల్సిన చర్యలను సూచించేదుకు గాను జాతీయ అభివృద్ధి మండలి (NDC) రూపొందించిన ప్రణాళికా విధాన కమిటీ సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వం 1957లో బల్వంత్ రాయ్ మెహతా అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల అమలు తీరును, వాటి ప్రభావాన్ని అధ్యయనం చేసిన బల్వంత్ రాయ్ కమిటీ గ్రామీణాభివృద్ధిలో స్థానిక సంస్థల పాత్ర అత్యంత కీలకమైనదని సిఫార్సు చేయడం జరిగింది.

సామాజిక సమస్యలను, బాధ్యతలను తాము ఎన్నుకొన్న ప్రజాప్రతినిధులతో స్థానిక సంస్థలు అధికారాలను చలాయిస్తూ వాటిని పర్యవేక్షించ గలిగే స్థాయి, అవకాశం ఉన్నప్పుడే సమాజ వికాస అభివృద్ధి కార్యక్రమాల వాస్తవిక లక్ష్యం నెరవేరుతుందని, అదికారం, బాధ్యత లేకుండా అభివృద్ధి ఒక్కటే ప్రగతిశీలమైంది కాదని అభిప్రాయపడిన బల్వంత్ రాయ్ మెహతా కమిటీ వికేంద్రీకరణ పరిపాలనా యంత్రాంగానికి అనగా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలను, వనరులను బదలాయించాలని సిఫార్సు చేయడం జరిగింది.

బల్వంత్ రాయ్ మెహతా కమిటీ తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తూ "స్థానిక ఆసక్తులతో ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థలు ఏర్పడి స్థానిక అవసరాలను తీర్చే ఆర్థిక స్తోమతను వాటికి కలిగించగలిగినపుడే గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని, జిల్లా ప్రణాళికా కమిటీలు, బ్లాక్ సలహా సంఘాల స్థానంలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విధానాన్ని ప్రవేశపెట్టాలని పేర్కొనడం జరిగింది. బల్వంత్ రాయ్ మెహతా కమిటీ సిఫార్సులను 1958లో జాతీయ అభివృద్ధి మండలి ఆమోదించింది. అనంతరం 1959లో స్థానిక ప్రభుత్వాల కేంద్ర స్థాయి మండలిని పంచాయతీ రాజ్ పేరుతో ప్రారంభించి గ్రామీణ స్థానిక ప్రభుత్వాల ఏర్పాటుకు మార్గదర్శక సూత్రాలను రూపొందించడం జరిగింది. గ్రామీణ ప్రజలకు విస్తృత స్థాయిలో పరిపాలనా భాగస్వామ్యాన్ని కల్పించేందుకు, సేవలను విస్తృత పరిచేందుకు అవసరమైన పరిపాలనా యంత్రాంగాన్ని నిర్మించడమే పంచాయతీరాజ్ సంస్థల అంతిమ లక్ష్యం.




**పంచాయతీరాజ్ వ్యవస్థ ఆశయాలు:**

1. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం.
2. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ఆధారంగా పరిపాలనను అందించేందుకు అవసరమైన సంస్థలను రూపొందించడం.
3. సామాజిక, రాజకీయ మార్పుకు సాధనంగా పనిచేయటం.
4. స్థానిక స్థాయిలలో సమీకరణ ప్రక్రియలకు తోడ్పడటం.
5. అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి సంబంధిత ప్రాంతాలలో అమలుచేయడం వంటి ఆశయాల సాధనకుగాను పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటుచేశారు.

బల్వంత్ రాయ్మెహతా కమిటీ మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను సిఫార్సు చేసినప్పటికీ అనేక రాష్ట్రాలలో స్థానిక పరిస్థితుల దృష్ట్యా ఒకే అంచె, (జమ్మూ కాశ్మీర్), రెండు అంచెలు (పంజాబ్, ఒరిస్సా), నాలుగు అంచెలు (పశ్చిమ బెంగాల్), గిరిజన కౌన్సిల్స్ (నాగాలాండ్, మేఘాలయ) వంటి వేర్వేరు స్థాయిలు గల పంచాయితీరాజ్ వ్యవస్థలు నెలకొల్పబడ్డాయి.

దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ పరిణామ క్రమంలోని మొదటి దశలో (1959-1966) దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో వివిధ అంచెలలో పంచాయితీ సంస్థలు ఏర్పాటు చేయబడగా, రెండవ దశలో (1967-1976), గ్రామీణాభివృద్ధికి వెన్నుముక అయిన వ్యవసాయ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. దీనికిగాను సమగ్ర వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలను మరియు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలుగా రూపొందించి గ్రామ స్థాయిలో అమలుచేయడం జరిగింది. మూడవ దశలో (1977-1991) పంచాయతీ రాజ్ సంస్థలలో సంస్థాగత సంస్కరణలు (Institutional Reforms) చేయబడ్డాయి. ఈ దశలోనే పంచాయతీరాజ్ వ్యవస్థను సమగ్రంగా అధ్యయనం చేసి వాటిలోని లోపాలను సవరిస్తూ, నూతన మార్పులు చేపట్టే ఉద్దేశంతో 1977లో నాటి జనతా ప్రభుత్వం అశోక్ మెహతా అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ పంచాయతీరాజ్ సంస్థల పనితీరును క్షుణ్ణంగా సమీక్షించి అనేక సిఫార్సులతో కూడిన నివేదికను 1978లో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది.

ప్రణాళిక సంఘం 1985లో గ్రామీణాభివృద్ధి మరియు పేదరిక నిర్మూలన పథకాల అమలుకు అవసరమైన పాలనా ఏర్పాట్లను సమీక్షించేందుకు గాను జి.వి.కె. రావు అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ పంచాయతీ రాజ్ వ్యవస్థను పునరుద్ధరించి దానిని బలోపేతం చేయగలిగితే గ్రామీణాభివృద్ధి విజయవంతమవుతుందని సిఫార్సు చేయడం జరిగింది. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రాముఖ్యతను గుర్తించిన ఈ కమిటీ రాష్ట్రస్థాయిలోని ప్రణాళికా విధానాలలో కొన్నింటిని జిల్లా ప్రణాళికా విభాగాలకు బదిలీ చేయాలని, జిల్లా అభివృద్ధి కమిషన్ అనే పదవిని కొత్తగా సృష్టించాలని, జిల్లా కలెక్టర్లు పంచాయతీరాజ్ అభివృద్ధి పాలనలో క్రియాశీల పాత్రను కల్పించాలని సిఫార్సు చేయడం జరిగింది.

ప్రజాస్వామ్యం మరియు గ్రామీణాభివృద్ధి కోసం పంచాయతీరాజ్ వ్యవస్థ పునర్ వ్యవస్థీకరణకు సంబంధించి తగిన సిఫార్సులను చేసేందుకు గాను కేంద్ర ప్రభుత్వం 1986లో ఎల్.ఎమ్ సింఘ్వీ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ పంచాయతీరాజ్ వ్యవస్థలకు రాజ్యాంగబద్ధత ఉండాలని, గ్రామస్థాయిలో న్యాయ పంచాయతీలను, గ్రామసభలను ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీలకు అధిక నిధులివ్వాలని, పంచాయతీ ఎన్నికలు, వాటి రద్దు వివాదాల పరిష్కారానికి గాను ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేయడం జరిగింది.

నాల్గవదశలో (1992 నుండి) అత్యంత కీలకమైన 73వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించి దేశవ్యాప్తంగా పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటును తప్పనిసరిచేస్తూ వాటికి రాజ్యాంగ బద్ధతను కల్పించడం జరిగింది. 1991లో కేంద్ర ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టగా 1992 డిసెంబర్ 23న ఈ బిల్లుకు ఆమోదం లభించింది. అనంతరం తగినన్ని రాష్ట్రాల చట్టసభల ఆమోదం కూడా పొందిన తరువాత 1993 ఏప్రిల్ 24 నుండి 73వ రాజ్యాంగ సవరణ చట్టం దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. ఈ సవరణను రాజ్యాంగంలోని 9వ భాగంలోని నిబంధన 243 కింద చేర్చడం జరిగింది. 243, 243ఎ నుండి 243ఓ వరకు గల 16 నిబంధనలలో పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించిన అన్ని అంశాలను స్పష్టంగా నిర్వచించడం జరిగింది.

73వ రాజ్యాంగ సవరణ చట్టంలోని 243జి నిబంధన ప్రకారం గ్రామ పంచాయతీల కోసం ప్రత్యేకంగా 11వ షెడ్యూల్ను ఏర్పాటుచేసి దీనిలో పంచాయతీలకు సంబంధించిన 29 అధికారాలు మరియు విధులను చేర్చడం జరిగింది. దీనిలో వ్యవసాయం, భూమి అభివృద్ధి, భూసంస్కరణలు మొదలు పేదరిక నిర్మూలన, కుటుంబ సంక్షేమం వంటి గ్రామీణాభివృద్ధికి తప్పనిసరిగా ఉపయోగపడే అంశాలను చేర్చడం భారతదేశ గ్రామీణాభివృద్ధి చరిత్రలో మరో మైలురాయి అని చెప్పవచ్చు.

ప్రజారోగ్యం - పారిశుద్యం

1. మానవ వనరుల అభివృద్ధి కార్యాచరణ కమిటీ సభ్యులను ప్రోత్సహించి ప్రజలలో ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత, పారిశుద్యం పట్ల అవగాహనను పెంపొందించాలి.
2. వీధుల వారి పారిశుద్య కమిటీలను ఏర్పాటు చేసి గృహపారిశుద్యం వ్యక్తిగత పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్మాణం మరియు వినియోగం, క్లోరినేషన్ జరిపిన నీటి వాడకం వంటి అంశాలను ప్రచారం చేసి ప్రజలు వాటిని పాటించే విధంగా చేయాలి.
3. ఆరోగ్య సిబ్బంది ద్వారా అవగాహన సదస్సులను తరుచూ నిర్వహించడం
4. మురికి నీరును రోడ్లపైన వదులుట పై నిషేదం విధించుట
5. మురికి నీటి కాల్వలు జలదారుల పై కట్టడాలను నిషేధించడం
6. ప్రజారోగ్యానికి హాని కలిగించే యంత్రాలతో నడిచే కర్మాగారాల పై నియంత్రణ విధించడం, అవసరమైతే నిషేధించడం
7. కళేబరాల నిర్వహణకు లైసెన్సులిచ్చుట, నియంత్రించుట
8. మెదడువాపు వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం. దోమలను నిర్మూలించడానికి క్రిమిసంహారక మందులను పిచికారి చేయడం
9. పందులను, కుక్కలను నియంత్రించడం
10. స్మశాన వాటికలను ఏర్పాటుచేయడం, ప్రైవేటు స్మశాన వాటికల రిజిస్ట్రేషన్ లైసెన్సివ్వడం, అధికారిక అనుమతి లేని స్థలాలలో ఖననాన్ని నిషేధించుట.

Dr. P. Harish,
Director
Perfect
Academy,
Hyderabad.



## రోళ్లపాడు బట్టమేక పక్షి అభయారణ్యంపై అభివృద్ధి సమీక్షా సమావేశం



సమావేశంలో పాల్గొన్న అటవీ శాఖ అధికారులు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** వెలుగోడు రేంజ్‌లో రోళ్లపాడు బట్టమేక పక్షి అభయారణ్యం పక్షుల డైవర్టీస్ మరియు రోళ్లపాడు అభివృద్ధిపై ఎఫ్‌డిపిటి విజయ్ కుమార్, డిడిపిటి విఘ్నేష్ అప్పావ్, సబ్ డిఎఫ్ఓ బాబిత, గ్రీన్‌కో, ట్రాన్స్‌కో అధికారులు రాకేష్ కాల్వలు సమావేశంను రోళ్లపాడు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రోళ్లపాడు అభయారణ్యం అభివృద్ధి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు.

## స్కిల్ నైపుణ్యాల్లో విద్యార్థుల ప్రతిభ

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్కిల్ నైపుణ్యాల ప్రదర్శనలో ప్రతిభ కనబరచారని హెచ్ఎం జీవయ్య తెలిపారు. పాఠశాలకు చెందిన హరిణి,స్నేహలత,సునీత,ధనూష్ లు స్కిల్ నైపుణ్యాలకు సంబంధించిన నమూనాలు ప్రదర్శించి వివరించారు. వాటిపై పలువురు ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రసంసా పత్రాలను అందజేసారు. విద్యార్థులను,వీరికి శిక్షణ ఇచ్చిన బాలయ్య,జీవీకే రెడ్డిలను హెచ్ఎం జీవయ్య,ఉపాధ్యాయులు అభినందించారు.



ప్రతిభ కనబరచిన విద్యార్థులతో హెచ్ఎం

## మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా మాధవి



ఎన్నికైన మాధవి

**దేవనకొండ ,మేజర్ న్యూస్ :** ఆలూరు మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా కుంకనూరు గ్రామానికి చెందిన ఈడిగ మాధవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాధవి భర్త రాజగోపాల్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా టిడిపి పార్టీ విధేయులుగా ఉండటంతో ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి వైకుంఠం జ్యోతి ప్రసాద్ మమ్ములను గుర్తించి బిసి మహిళా కోటాలో ఈ అవకాశం కల్పించడం జరిగిందన్నారు. కాబట్టి ముందుగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా రేపు 10వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ఆలూరులో మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా బిల్లేకల్ వెంటేశ్‌తో పాటు డైరెక్టర్‌గా మాధవి ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉంటుందని కావున టిడిపి నాయకులు,కార్యకర్తలు తరలి రావాలని కోరారు.

## సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పత్తికొండ మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ మూరసాని నాగేశ్వరరెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వైయస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రదీప్‌కుమార్‌రెడ్డి శనివారం పుట్టగుమ్మి గ్రామానికి చేరుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి మా కుటుంబానికి అత్యంత ఆప్తమిత్రుడని, ఆయన ఆరోగ్యంతో కోలుకోవాలన్నారు.



నాగేశ్వరరెడ్డిని పరామర్శిస్తున్న కె.ప్రదీప్‌కుమార్‌రెడ్డి

## విశ్రాంత అడిషనల్ ఎస్పీ మృతికి నివాళులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ బిసి సాధికారిక సమితి రాష్ట్ర కోఆర్డినేటర్, నూర్ బాషా/ దూదేకుల సంఘం నాయకుడు, ఉమ్మడి కర్నూలు జిల్లాలో అడిషనల్ ఎస్పీగా పని చేసి పదవీ విరమణ పొందిన ఎస్‌పి షేక్షావలి మృతికి నంద్యాల జిల్లా కమిటీ, పట్టణ కమిటి నూర్ బాషా/ దూదేకుల సంక్షేమ సంఘం 157/2015 నివాళులు అర్పించింది. శనివారం పట్టణంలోని నూర్ నర్సింగ్ హోమ్‌లో షేక్షావలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర నాయకులు డా.పి. బాబన్, దస్తగిరి పర్ల, జిల్లా అధ్యక్షుడు వాసవి దస్తగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోల్డ్ దస్తగిరి, కోశాధికారి హుస్సేనప్ప, షేక్షావలి, ఆదాం సాహెబ్, గబ్బర్ దస్తగిరి, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు. షేక్షావలి హైదరాబాద్‌లోని తన నివాసంలో శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.




## పేద ప్రజల కోసమే ప్రైవేటువైద్య కళాశాలల నిర్మాణం

**సంజామలమేజర్,న్యూస్‌:** రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకే నాటి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలను నిర్మించడానికి ప్రయత్నాలు చేశారని వైసీపీ వాణిజ్య విభాగం మండలాధ్యక్షుడు గౌరీ నాగేశ్వర రెడ్డి అన్నారు. సంజామల మండలం ఆకుమళ్ల గ్రామంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న నేపథ్యంలో ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రవేటు కళాశాలల నిర్మాణం వల్ల కళాశాలలకు అనుబంధంగా వైద్యశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని దీని వల్ల పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి వీలవుతుందని భావించి ఈ కార్యక్రమాన్ని జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. అంతేకాకుండా వైద్యశాఖకు సంబంధించి జగన్ చేసిన ఎన్నో ప్రజా ఉపయోగమైన కార్యక్రమాలను గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఉయ్యాలవాడ ఖాసీం బాషా, పేరం వెంకటేశ్వర రెడ్డి, ఉప సర్పంచ్ హాజీపీరా, దూదేకుల కాశి, సుధాకర్ రెడ్డి, దస్తగిరి, కంబగిరిస్వామి, పుల్లయ్య, సుధాకర్, సందరేశం, దానం తదితరులు పాల్గొనాన్రు.



కోటి సంతకాల కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## దివ్యాంగులు మూడుచక్రాల మోటార్ వాహనాలకు దరఖాస్తు చేసుకోవాలి



ఎంపిడిఓ సుహాసినమ్మ

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కొరకు అందిస్తున్న మూడుచక్రాల మోటార్ వాహనాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఓ సుహాసినమ్మ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగుల స్వతంత్ర్య చలనశీలత, ఆత్మనిర్భరత, సామాజిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి లోకోమోటార్ దివ్యాంగులు కలిగిన అర్హులైన వ్యక్తుల నుండి వంద శాతం సబ్సిడితో రెట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల(మూడు చక్రాల వాహనాలు)ను మంజూరు పథకం కింద ఆన్‌లైన్ నందు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే సమయంలో జిల్లా వైద్య బోర్డు వారు జారీ చేసిన వికలాంగుల ధృవపత్రం, ఆధార్‌కార్డు, ఎస్ఎస్‌సి సర్టిఫికేట్, కుల ధృవపత్రం, తాజా ఆదాయ ధృవపత్రం, బోనాఫైడ్ సర్టిఫికేట్, పాస్‌పోర్టు సైజ్ ఫోటో, ఇంతకు ముందు వాహనం పొందలేదని స్వీయ ప్రకటన పత్రాలను జత చేయాలన్నారు. దరఖాస్తులు సమర్పించేందుకుఈనెల25వతేది వరకు గడువు ఉందన్నారు. కావున అర్హతగల దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ట్రాఫిక్ సమస్యను నివారిస్తాం..ఎస్సై ఎం.నరేష్

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని పాతబస్టాండ్ నందు ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై ఎం.నరేష్ అన్నారు. శనివారం వెల్దుర్తి పాతబస్టాండ్‌లోని ఆటో కార్మికులతో, చిన్న వ్యాపారస్తులైన మహిళలతో ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలన్నారు. ఆటోడ్రైవర్లకు వారికి కేటాయించిన వారివారి పరిధిలోని స్టాపింగ్ పాయింట్లలో ప్రయాణికులను ఎక్కించుకోవాలన్నారు. ఆటోలలో ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకోకూడదని, అలా చేస్తే ఆటోలను సీజ్ చేసి, కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కొత్తబస్టాండ్ నుండి కర్నూలు రోడ్డు వైపు మజీద్ వరకు మరియు పాతబస్టాండ్ నుండి రామళ్ళకోట రోడ్డు బ్రిడ్జి వరకు ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఈ ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామని ఎస్సై ఎం.నరేష్ తెలిపారు.




మహిళా చిన్న వ్యాపారస్తులతో మాట్లాడుతున్న ఎస్సై ఎం.నరేష్

## ప్రజా ఉద్యమం పోస్టరును ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా

**– ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఉద్యమం**




పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**వెలుగోడు,మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో శనివారం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి శ్రీశైలం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రజా ఉద్యమం పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ 12వ తేదీ అన్ని నియోజకవర్గాల్లో నిరసన ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నాణ్యమైన ఉచిత వైద్యం అందించడం బాధ్యతగా వహించి నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వాటిలో 7 కళాశాలలు పూర్తి అయ్యాయి. మిగితా కళాశాలల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రాజెక్టులను నిలిపివేసి సేఫ్ క్లోజర్ పేరుతో పక్కన పెట్టడం దారుణమని అన్నారు. పేద విద్యార్థుల కలలపై నీళ్లు చల్లేలా 10 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని వైసీపీ ఎట్టి పరిస్థితుల్లో అంగీక రించదని అన్నారు. నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గంలో ఈ నెల 12వ తేదీ జరుగబోయే ర్యాలీని విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ రెడ్డి, లాలం రమేష్, ఇలియాస్ ఖాన్, వంగాల నాగేశ్వర్ రెడ్డి, నరుసుల్లా ఖాన్, లాయర్ అసిఫ్ అలీఖాన్, షాషాఖాద్రి, రామ్మోహన్ రెడ్డి, జయరాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ యాజమాన్యాల పరిధిలో నడుపుతున్న ఎయిడెడ్ పాఠశాలల్లో సుమారు 2200 మంది బోధన, బోధనేతర సిబ్బంది పని చేస్తున్నారని వీరందరికి ఎన్టీఆర్ హెల్త్ ట్రస్టు ద్వారా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని రాష్ట్ర న్యాయ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు నోబుల్ టీచర్స్ అసోసియేషన్, ఆల్ మైనార్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కమిటి సభ్యులు కోరారు. ఈ సందర్భంగా శనివారం నంద్యాల పార్టీ కార్యాలయంలో మంత్రి ఫరూక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అస్మద్దిన్, మొహమ్మద్ రఫీ, మహబూబ్ బాషా, అబుబకర్, హుస్సేన్, ఇమ్రాన్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



